TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 124 | గురువారం 10 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



వారిపై ఉగ్ర కేసు ఎత్తివేయలేదు.. దర్యాప్తు

## కొనసాగుతోంది : ఎన్ఐఏ

అమెరికా దేశస్థుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ సహా ఏడుగురు విదేశీయులపై ఉగ్రవాద ఆరోపణలను పూర్తిగా ఉపసంహరించుకోలేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని తెలిపారు.

వివరాలు 2లో..




'మా ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి..

## అంత ధైర్యం ఎలా వచ్చింది?'

జులైలో జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనల్లో పాల్గొన్నందుకు ఓ విద్యార్థికి గ్రేటర్ నొయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసు జారీచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తాము స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. వాటిని ఉల్లంఘించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది.

# మోదీ-పుతిన్ భేటీలో కీలక చర్చలు..



2లో

### ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్‌పై భారత్ ఫోకస్..

### ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ

### అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ జరగనుంది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశంలో రక్షణ, వాణిజ్యం, ఇంధనం, అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

ముఖ్యంగా రక్షణ రంగంలో ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్ కొనుగోళ్లపై భారత్ కీలక చర్చలు జరపనున్నట్టు సమాచారం భారత్-రష్యా రక్షణ సహకారంలో ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ కీలకమైనది. భారత్ గతంలో రష్యాతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం ఒప్పందం చేసుకుంది. వాటిల్లో మూడింటిని ఇప్పటికే రష్యా నుంచి డెలివరీ తీసుకుంది.

మిగిలిన రెండింటినీ ఈ ఏడాది చివర్లో అందుకోవాల్సి ఉంది. వాటి గురించి, భవిష్యత్ రక్షణ అవసరాల గురించి కూడా మోదీ-పుతిన్ చర్చించే అవకాశం ఉంది.మోదీ-పుతిన్ భేటీలో అత్యంత ఆసక్తికరమైన జెట్. క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు.



కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్

## ఎప్పుడూ కోరుకోలేదు: మహేశ్ గౌడ్

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ కోరుకోలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(బుధవారం) అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. కేసీఆర్‌కు చెడు జరగాలని ఎమ్మెల్యే హరీశ్ రావు పూజలు చేశారని స్వయంగా కవిత చెప్పారని అన్నారు. తాము ఏరోజూ కేసీఆర్ చెడు కోరుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎవరి చెడునూ కోరుకోదని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం పట్ల వేరే ఆలోచన లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ బాత్‌రూమ్‌లో జారీ పడితే గ్రీన్ ఛానల్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వైద్యం చేయించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు.

2

సబితపై పోలీసుల దాడి

## వీడియోలను గవర్నర్‌కు చూపించాం: కేటీఆర్



2

తెలంగాణలో పరిస్థితులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వివరించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈరోజు(బుధవారం) గవర్నర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు, కేసీఆర్ ఇంటి వద్ద కాంగ్రెస్ చావు డబ్బు, తదితర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.



2

## 'ఒకరి చావు కోరడం సమర్థనీయం కాదు'.. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వివరణ

సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ అనుచిత

## వ్యాఖ్యలు.. సీపీ సజ్జనార్‌కి ఎంపీ మల్లు రవి ఫిర్యాదు

2

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 356, 352 కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కి ఎంపీ ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌పై.. కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.కేటీఆర్ వ్యాఖ్యలు పరువు నష్టం, అనుచితంగా ఉన్నాయని ఎంపీ ఆరోపించారు. కేటీఆర్‌పై పలు సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేయాలని సీపీ సజ్జనార్‌కి విజ్ఞప్తి చేశారు.






# మోదీ-పుతిన్ భేటీలో కీలక చర్చలు..

## ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్‌పై భారత్ ఫోకస్..

## ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ

## అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం


IANS

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ జరగనుంది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశంలో రక్షణ, వాణిజ్యం, ఇంధనం, అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రక్షణ రంగంలో ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్ కొనుగోళ్లపై భారత్ కీలక చర్చలు జరపనున్నట్టు సమాచారం భారత్-రష్యా రక్షణ సహకారంలో ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ కీలకమైనది. భారత్ గతంలో రష్యాతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం ఒప్పందం చేసుకుంది. వాటిల్లో మూడింటిని ఇప్పటికే రష్యా నుంచి డెలివరీ తీసుకుంది. మిగిలిన రెండింటినీ ఈ ఏడాది చివర్లో అందుకోవాల్సి ఉంది. వాటి గురించి, భవిష్యత్ రక్షణ అవసరాల గురించి కూడా మోదీ-పుతిన్ చర్చించే అవకాశం ఉంది. మోదీ-పుతిన్ భేటీలో అత్యంత ఆసక్తికరమైన అంశం రష్యా ఎస్‌యు-57 ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్. భారత్‌కు ఎస్‌యు-57 విమానాలను విక్రయించే అంశం చర్చల అజెండాలో ఉందని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అయితే భారత్ కేవలం విమానాలను కొనుగోలు చేయడంపైనే కాకుండా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌పై కూడా ఆసక్తి చూపుతోంది. ఎస్‌యు-57 తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్‌లోకి తీసుకురావడం ద్వారా దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నది ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇక, భారత్-రష్యా సంయుక్త రక్షణ సహకారానికి ప్రతీకగా నిలిచిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్‌ను కూడా మరింత అభివృద్ధి చేయాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. బ్రహ్మోస్‌కు అదనపు సామర్థ్యాలు, కొత్త ఫీచర్లు జోడించి దాని పనితీరును పెంచడం గురించి చర్చలు జరుగుతున్నాయని పెస్కోవ్ తెలిపారు. ఇది కేవలం భారత సైనిక సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్తులో రక్షణ ఎగుమతులకు కూడా ఉపయోగపడే అవకాశం ఉంది. మోదీ-పుతిన్ చర్చలు రక్షణ రంగానికే పరిమితం కావు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, అణుశక్తి సహకారం, అరుదైన ఖనిజాల అన్వేషణ వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. భారత్-రష్యా సంబంధాలను సాంప్రదాయ ఆయుధ కొనుగోళ్లకు మించి సంయుక్త తయారీ, టెక్నాలజీ భాగస్వామ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో మరింత విస్తరించాలనే ప్రయత్నం కనిపిస్తోంది. సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. దీనికి ఒక రోజు ముందు మోదీ-పుతిన్ ద్వైపాక్షిక భేటీ జరగనుంది.

# వారిపై ఉగ్ర కేసు ఎత్తివేయలేదు.. దర్యాప్తు కొనసాగుతోంది: ఎన్ఐఏ

న్యూఢిల్లీ:

అమెరికా దేశస్థుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ సహా ఏడుగురు విదేశీయులపై ఉగ్రవాద ఆరోపణలను పూర్తిగా ఉపసంహరించుకోలేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఖూూూ) కింద దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఇప్పటివరకు నిందితులపై దేశంలోకి అక్రమంగా ప్రవేశం, నివాసం, సంచరించడం వంటి నేరాలు రుజువు అయ్యాయన్నారు. దీనికి సంబంధించి ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారెనర్స్ యాక్ట్ (ఐఎఫ్ఏ) కింద ఎన్ఐఏ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిందని వెల్లడించారు. భారత్‌లోని సాయుధ గ్రూపులతో సంబంధాలు, ఉగ్ర కుట్ర ఆరోపణలతో వాన్‌డైక్‌తో పాటు మరో ఆరుగురు విదేశీయులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఈ కేసులో మంగళవారం నాడు ఏడుగురిపై ఐఎఫ్ఏ చట్టంలోని సెక్షన్లు 21, 23 కింద ఆ సంస్థ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఇందులో ఉపా (ఖూూూ) నిబంధనలను ప్రస్తావించకపోవడంతో ఉగ్రవాద ఆరోపణలను ఎన్ఐఏ ఎత్తివేసిందన్న ప్రచారం మొదలైంది. ఈ ప్రచారంపై ఎన్ఐఏ వర్గాలు స్పందిస్తూ నిందితులపై ఉగ్రవాద దర్యాప్తును నిలిపివేయలేదని స్పష్టం చేశాయి. వారందరిపై యూఏపీఏ కింద దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నాయి. దర్యాప్తులో ఇప్పటివరకు స్పష్టంగా నిర్ధారణ అయిన నేరాలకు సంబంధించి మాత్రమే ప్రస్తుత ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు తెలిపాయి. ఉపా కింద నేరం రుజువయ్యే ఆధారాలు దర్యాప్తులో వెలుగులోకి వస్తే తదుపరి దశలో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉందని ఎన్ఐఏ వర్గాలు చెబుతున్నాయి. అంటే.. ప్రస్తుత ఛార్జ్‌షీట్‌లో ఉపా సెక్షన్లు లేకపోవడం కేసులోని ఉగ్రవాద కోణం పూర్తిగా ముగిసిందని అర్థం కాదని పేర్కొన్నాయి. సరైన ఆధారాలు లభిస్తే భవిష్యత్తులో ఉపా నిబంధనలనూ చేర్చే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నాయి.

# 'మా ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి.. అంత ధైర్యం ఎలా వచ్చింది?'

ఇంటర్నెట్ డెస్క్:

జులైలో జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనల్లో పాల్గొన్నందుకు ఓ విద్యార్థికి గ్రేటర్ నొయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసు జారీచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తాము స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. వాటిని ఉల్లంఘించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. 'ఓ విద్యార్థికి మేజిస్ట్రేట్ నోటీసు ఎలా ఇస్తారు? విద్యార్థులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని మా ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. అయినప్పటికీ ఓ మేజిస్ట్రేట్‌కు అలా చేయడానికి ఎంత ధైర్యం?' అని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మండిపడింది. సుప్రీంకోర్టు తన అసాధారణ అధికారాలను ఉపయోగిస్తూ జులైలో జరిగిన సీజేపీ ఆందోళనలకు సంబంధించి విద్యార్థులపై నమోదైన అన్ని కేసులనూ కొట్టివేయాలని ఈ నెల 1న ఆదేశాలు జారీ చేసింది. జులై 20 నుంచి 25 మధ్య దేశ వ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఇకపై కొనసాగించరాదని, వాటిని అన్నిరకాలుగా క్లోజ్ చేస్తున్నట్టుగా పరిగణించాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఆ ఆందోళనలకు సంబంధించి భవిష్యత్తులో ఏ విద్యార్థిపైనా కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని పేర్కొంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ నొయిడాకు చెందిన ఓ విద్యార్థి విషయంలో మేజిస్ట్రేట్ నోటీసు జారీచేసిన విషయాన్ని బిశ్వజిత్ భట్టాచార్య అనే సీనియర్ న్యాయవాది సుప్రీం న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనను దేశంలోని విద్యార్థులపై జరుగుతున్న ఓ ప్రయోగంగా అభివర్ణించారు భట్టాచార్య. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ధర్మాసనం జోక్యం చేసుకోవాలని కోరారు. దీనిపై సీజేఐ స్పందిస్తూ.. గౌతమ్‌బుద్ధ నగర్ జిల్లా మేజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల నుంచి వివరణ కోరనున్నట్లు తెలిపారు. కాగా.. గౌతమ్‌బుద్ధ యూనివర్సిటీలో చదువుతున్న ఓ విద్యార్థికి ఈ నెల 4న ఈ నోటీసు జారీ అయింది. ప్రభుత్వ వ్యతిరేక సమాచారాన్ని ప్రచారం చేయడం సహా జంతర్‌మంతర్ వద్ద జరిగిన సీజేపీ ఆందోళనలో పాల్గొనాలని ఇతర విద్యార్థులను ప్రోత్సహించారంటూ ఆ నోటీసులో ఆరోపించారు. అయితే.. మరుసటి రోజే ఆ నోటీసును ఉపసంహరించుకున్నట్లు కోర్టుకు తెలిపారు.

# కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ కోరుకోలేదు: మహేశ్ గౌడ్

హైదరాబాద్,

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ కోరుకోలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(బుధవారం) అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. కేసీఆర్‌కు చెడు జరగాలని ఎమ్మెల్యే హరీశ్ రావు పూజలు చేశారని స్వయంగా కవిత చెప్పారని అన్నారు. తాము ఏరోజూ కేసీఆర్ చెడు కోరుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎవరి చెడునూ కోరుకోదని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం పట్ల వేరే ఆలోచన లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ బాత్‌రూమ్‌లో జారి పడితే గ్రీన్ ఛానల్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వైద్యం చేయించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడు ఆరోగ్యం గురించి అడిగిన సంగతి గుర్తులేదా అంటూ నిలదీశారు. కేసీఆర్ అసె ంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతను కాం గ్రెస్ గౌరవిస్తుందని చెప్పారు. 55 మంది సిబ్బందితో కేసీఆర్ ఫాంహౌస్ దగ్గర ప్రభుత్వం సెక్యూరిటీ పెట్టిందని మహేశ్ వెల్లడించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. రేవంత్ రెడ్డి అభిమాని అని.. ఆ అభిమానంతోనే ఆయన అలా మాట్లాడి ఉండొచ్చన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీరు దళిత సమాజాన్ని అవమానించే విధంగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# సబితపై పోలీసుల దాడి వీడియోలను గవర్నర్‌కు చూపించాం: కేటీఆర్

హైదరాబాద్,

తెలంగాణలో పరిస్థితులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వివరించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈరోజు(బుధవారం) గవర్నర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు, కేసీఆర్ ఇంటి వద్ద కాంగ్రెస్ చావు డబ్బు, తదితర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీకి వెళ్తుంటే నడిరోడ్డుపై అడ్డుకున్నారని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని విమర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై పోలీసుల దాడి వీడియోలను గవర్నర్‌కు చూపించామన్నారు. ఎమ్మెల్యే సునీత చీరను లాగి దుశ్శాసనపర్వం ఎలా సృష్టించారో చెప్పామని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీ తరహాలోనే బ్లాక్ టీషర్ట్ వేసుకున్నామని చెప్పారు. స్పీకర్ అంటే తమకు గౌరవం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలకే కాదు.. ప్రజాప్రతినిధులకూ అవమానాలే అని అన్నారు. ముఖ్యమంత్రి ప్రేరేపించడం వల్లే మాజీ సీఎం కేసీఆర్ ఇంటి వద్దకు కాంగ్రెస్ శ్రేణులు వేల సంఖ్యలో మోహరించి చావు డబ్బు కొట్టారని గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు. అసెంబ్లీ లోపల జరిగిన విషయాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేనని, బయట జరిగిన అన్ని విషయాలపై విచారణ జరిపిస్తామని గవర్నర్ తమకు హామీ ఇచ్చినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# సీఎంపై మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు.. అసెంబ్లీ స్పీకర్ అభ్యంతరం

హైదరాబాద్, ॰

సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధ్వజమెత్తారు. ఏలేటి చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎంను అవమానపరిచి, ఏకవచనం ప్రయోగిస్తుంటే ఏం చేయాలి? అని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డి కూడా ఏకవచనం ప్రయోగిస్తున్నారని అన్నారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోరారు. సభలో మైక్ ఇస్తే సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడటం సరికాదని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఏలేటి ఇలా మాట్లాడటం బాధాకరమని ధ్వజమెత్తారు. సభ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని భట్టివిక్రమార్క పేర్కొన్నారు.

### మహేశ్వర్ రెడ్డి సీఎంను ఏకవచనంతో మాట్లాడారు: మంత్రి సీతక్క

సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడిన మాటలను వెనక్కు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో మంత్రి సీతక్క మాట్లాడారు. పోడియంలో ఫ్ల కార్డులు ప్రదర్శించవద్దనే రూల్ ఉందని తెలిపారు. అయినా బీజేపీ నేతలు పోడియంలోకి వచ్చి ఫ్ల కార్డులు ప్రదర్శిస్తున్నారని చెప్పుకొచ్చారు. దళితులు నిరసన తెలిపిన ఎర్రవల్లి ఫాంహౌస్‌ను శుద్ధి చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జున ఖర్గే వెళ్లి వచ్చిన చోట బీజేపీ నేతలు కూడా అలాగే శుద్ధి చేశారని ఆగ్రహించారు. బీజేపీ, బీఆర్ఎస్ భావజాలం ఒకటేనని విమర్శించారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు.

### పంచాయతీరాజ్ చట్టం- 2018 సవరణ బిల్లును ప్రవేశ పెట్టిన మంత్రి సీతక్క

కాగా, అసెంబ్లీలో పంచాయతీరాజ్ చట్టం- 2018 సవరణ బిల్లును మంత్రి సీతక్క ప్రవేశ పెట్టారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం సమీపంలోని నేషనల్ బ్యాంకులో జమ చేసుకునేలా చట్ట సవరణ చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీల సొంత ఆదాయం ట్రెజరీలో జమ చేసినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.

### అసెంబ్లీ నడవకుండా బీజేపీ సభ్యులు అడ్డుపడుతున్నారు: మంత్రి కోమటిరెడ్డి

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంను ఏకవచనంతో ఆయన మాట్లాడారని ధ్వజమెత్తారు. మహేశ్వర్ రెడ్డి ఆ వ్యాఖ్యలను వెంటనే వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ నడవకుండా బీజేపీ సభ్యులు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. దళితులు నిరసన తెలిపిన ఎర్రవల్లి ఫాంహౌస్‌ను శుద్ధి చేసి వారిని అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు తెలంగాణలో దళితులు ఉండవద్దని కోరుకుంటున్నారా అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు.

### అసెంబ్లీలో సబ్జెక్ట్‌పై మాట్లాడే ఆలోచన బీజేపీకి లేదు: మంత్రి శ్రీధర్‌బాబు

బలహీన వర్గాల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. దళితులు నిరసన తెలిపిన ఎర్రవల్లి ఫాంహౌస్‌ను శుద్ధి చేశారని ధ్వజమెత్తారు. ఇది చాలా పెద్ద సామాజిక సమస్య అని చెప్పారు. మనం ఏ యుగంలో ఉన్నామని.. ఈ విషయంపై బీజేపీ నేతల వైఖరి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మహేశ్వర్ రెడ్డి ఈ విషయంపై ముందు మాట్లాడాలని పట్టుబట్టారు. అసెంబ్లీలో సబ్జెక్ట్‌పై మాట్లాడే ఆలోచన బీజేపీకి లేదని అన్నారు. 22ఏ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కచ్చితంగా చర్చిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

### ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఏమన్నారంటే..

అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌ను బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తప్పుబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏమైనా ప్రత్యేక రూల్‌బుక్ పెట్టారా.? అని ప్రశ్నించారు. ఏ రూల్ ప్రకారం బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు వేశారని నిలదీశారు. బీఏసీ ప్రకారం సభ నడపాలని డిమాండ్ చేశారు. 22ఏ భూముల అంశంపై సభలో చర్చించాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పట్టుబట్టారు.



# 'ఒకరి చావు కోరడం సమర్థనీయం కాదు'.. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వివరణ

హైదరాబాద్,

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరణ ఇచ్చారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఒకరి చావు కోరడం ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. ముఖ్యమంత్రిని, దళిత అసెంబ్లీ స్పీకర్‌ను, మహిళా మంత్రులను అసభ్యకరంగా కులాల పేరుతో దూషిస్తూ వ్యక్తిగతంగా బూతులు తిడుతున్నారని మండపడ్డారు. ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని.. స్పీకర్‌ను అసభ్యపదజాలంతో దూషించారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కడుపు మండి కేసీఆర్ వెంటనే అసెంబ్లీకి రావాలని, సమస్యలపై చర్చించాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలదని.. కేసీఆర్ కుటుంబ ఒక్కరిదే కాదని ఎమ్మెల్యే అన్నారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎంపై, వారి కుటుంబ సభ్యులపై బూతులు తిడుతున్నారని ఫైర్ అయ్యారు. 'మీ ఇంట్లో కూడా ఆడబిడ్డలు ఉన్నారు కదా. వారి ముందు ఇలా మాట్లాడుతారా. టీవీలలో మీ బూతులు వినలేక మహిళలు చెవులు మూసుకుంటున్నారు. మీ కుటుంబ సభ్యులు కూడా ఆ మాటలు వినలేక తలదించుకుంటున్నారు' అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తలిపారు. అలాగే, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కుమారుడు రాహుల్ గాంధీపై 'ఎక్కడ సచ్చిండు రాహుల్ గాంధీ' అని మూడు రోజుల క్రితం కరీంనగర్‌లో కేటీఆర్ మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా మీడియాకు ఎమ్మెల్యే విడుదల చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు.. సీపీ సజ్జనార్‌కి ఎంపీ మల్లు రవి ఫిర్యాదు

హైదరాబాద్,

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి (జశీఅస్త్రతీవంం వీూ మీఖశ్రీశ్రీబ ఋఖజఱ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 356, 352 కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కి ఎంపీ ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌పై.. కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు పరువు నష్టం, అనుచితంగా ఉన్నాయని ఎంపీ ఆరోపించారు. కేటీఆర్‌పై పలు సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేయాలని సీపీ సజ్జనార్‌కి విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా, మీడియా ఆధారాలను భద్రపరచాలని ఎంపీ మల్లు రవి కోరారు.



### అసెంబ్లీ మీద బీఆర్ఎస్ దాడి చేసింది: ఎంపీ మల్లు రవి

బీఆర్ఎస్ సభ్యులు వ్యక్తి ఔన్నత్యాన్ని దెబ్బతీస్తున్నారని ఎంపీ మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా మాజీమంత్రి హరీశ్‌రావు ప్రవర్తన ఉందని ధ్వజమెత్తారు. ఫాంహౌస్ కేంద్రంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కుట్ర చేస్తున్నారని ఆగ్రహించారు. కావాలనే హరీశ్‌రావు రాష్ట్రపతి పాలన కోరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు ఒకరు స్పీకర్‌ను తిడతారని, మరొకరెమో సీఎంను తిడతారని దుయ్యబట్టారు. ఇంకొకరు పోలీసులతో అసభ్యంగా వ్యవహరిస్తారని మండిపడ్డారు. మహిళా కానిస్టేబుళ్లతో బీఆర్ఎస్ సభ్యులు అసభ్యంగా ప్రవర్తించారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ మీద బీఆర్ఎస్ దాడి చేసిందని అన్నారు. ప్రశ్నించడం వేరు, తిట్టడం వేరని చెప్పారు. అందుకే మాజీ మంత్రి కేటీఆర్‌పై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తాను ఫిర్యాదు చేశానని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

# మేరు కులస్థులకు అండగా ఉంటా

**పటేల్ రమేష్ రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :09 ( అన్వేషణేత్రం):**

మేరు సంఘం కులస్తులకు తాను అండగా నిలిచి సంఘ భవనానికి స్థలం కేటాయిస్తానని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో నూతనంగా ఎన్నికైన మేరు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సంఘ సభ్యులతో కలసి మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో ఆయన మాట్లాడుతు నూతనంగా ఎన్నికైన కమిటీ సంఘ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాలని అన్నారు. సంఘ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించారు. అనంతరం జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కు పలు సమస్య డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మునగాల సతీష్
కార్యదర్శి కర్నె ఉపేందర్, కోశాధికారి తెంబరేణి కృష్ణ,
రాష్ట్ర మేరు సంఘం మాజీ ఉపాధ్యక్షులు రేణుకుంట్ల నరేందర్,
గట్ల సిద్ధప్ప, తెంబరేణి వీరేష్, కీర్తి వెంకటేశ్వర్లు మేడిగ శ్రీనివాస్ (సీనియర్ విలేకరి యర్కారం ), ఎల్కాశెట్టి రాము, నిమ్మల వెంకటేశ్వర్లు, వాడపల్లి మురళి, గట్ల సువర్ణ, టెంబరేణి సరస్వతి, గట్ల వర్సమ్మ, మునగాల రమాదేవి, తెంబారిని దివ్య, దీకొండ మల్లేష్, దీకొండ శోభ, రామగిరి జ్యోతి, అదిమూల శ్రీనివాస్, అదిమూల మహాలక్ష్మి, మేడిగ మహేశ్వరీ (యర్కారం ), వాడపల్లి రాజేష్, వాడపల్లి దివ్య, రామగిరి శివసాయి( ఈవెం ట్స్ ) తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాషా దినోత్సవం

**ప్రజాకవి "పద్మవిభూషణ్" కాళోజి నారాయణరావు 112వ జయంతి**



**నేరేడుచర్ల:- సెప్టెంబర్ 9 అన్వేషనేత్రం**

ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు 112 వ జయంతి మహోత్సవాన్ని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,ఉపాధ్యాయులు విద్యార్థులు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ "పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది" వాక్యం కాళోజి జీవితానికి చక్కగా సరిపోతుందని,తెలుగు సాహిత్య రంగంలో తెలంగాణ యాసకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకువచ్చి తెలంగాణ భాషా వైతాళికులుగా ప్రసిద్ధి చెందారని,రచనల్లో తెలుగునాట ఆయా ప్రాంతాల యాసకు సముచిత గౌరవం దక్కాలని నినదిస్తూ,నాడు వివక్షతను ఎదుర్కొంటున్న తెలంగాణ యాసకు పెద్దపీట వేస్తూ రచనలు చేసి,"బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష నాది"అని ఎలుగెత్తి చాటారని,కాళోజి కవితల సమగ్ర సంకలనం"నా గొడవ"అనేది తమ హక్కులను అందుకోలేని,ఆసరా లేని గొడవ గా కొనియాడబడిందనీ పేర్కొన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులు కాళోజికి జోహార్లు అర్పిస్తూ నినదించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజి జయంతి వేడుకలు

**నివాళులర్పించిన జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 09 ( అన్వేషనేత్రం):**

తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సామాజిక చైతన్యం కోసం తన కలంతో నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ కాళోజీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి. తన సాహిత్యం, రచనలు, ఆలోచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ లు ప్రసన్న కుమార్, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఆర్ఐ ప్రవీణ్




కుమార్, ఆర్ఎస్ఐ లు సాయిరాం, అఖిల్, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సిబ్బంది ఉన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి

**కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు శాసనసభలో గౌరవపదంగా నడుచుకోవాలి**

**జనసేన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జీ మేకల సతీష్ రెడ్డి**

**జనసేన పార్టీ జిల్లా నాయకులు ఏ,వి రావు ఆధ్వర్యంలో నిరసన**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 09 ( అన్వేషనేత్రం ): తెలంగాణ అసెంబ్లీలో ప్రజా సమస్యలను చర్చించకుండా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అడ్డాగా మార్చడం సిగ్గుచేటని





పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీఎంబర్స్మెంట్ ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జీ మేకల సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బుధవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు ఏ,వి రావు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మేకల సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేదలకు ఇబ్బందికరంగా పరిణమించిన 22 ఏ భూముల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ కోతతో రైతులు అల్లాడుతున్నారని సాగు, త్రాగునీరు లేక గ్రామాల్లో చెరువులు నింపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే సాగర్, గోదావరి జలాలతో గ్రామాలు, పట్టణాల్లో చెరువులు నింపాలని వారు కోరారు. వెయ్యి రోజుల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల ను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీ లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి సభా గౌరవ మర్యాదలను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అందె శ్రీనివాస్, జిలాని, శివ సాయి, భూక్యా సైదులు, శంకర్ నాయక్, మొలుగూరి సైదులు, వెంకట్, రాయల సతీష్, వెంకన్న, పసుపులేటి రామారావు, కాసర్ల వినయ్, షేక్ నజీర్ పాషా, లింగా నాయక్, మారోజు తిరుమల చారి, దండు మధు, వేముల విజయ్, సాయి స్వరూప్, పేరెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడండి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :09 ( అన్వేషనేత్రం ):**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు మరియు కృత్రిమ రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన గణనాథులను పూజించి పర్యావరణ హితనికి మేలు చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ డా. పురుషోత్తం రెడ్డి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా అన్నదానం

**కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్ ప్రారంభం**

నల్లగొండ,సెప్టెంబర్ 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి ): రామగిరిలోని ముత్యాలమ్మ దేవాలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఆలయ పూజారి ఎలిజాల అంజయ్య, నాగరాజు, కొప్పు సుజాత, చంద్రకళ, పద్మ, అమల, మానస, కీర్తి, పవన్, శ్రీకుమార్, దీపక్, సుశాంత్, అరుణ్, మునసు వినయ్, మునసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రీయ విద్యాలయంలో భద్రత బట్టబయలు..!

**చిన్నారుల భద్రత గాలికి.. డిస్పర్సల్ సమయంలో తోపులాట**

**ఒకటో తరగతి విద్యార్థికి భుజం ఎముక విరిగింది....!**

**ప్రమాదం ఎలా జరిగిందో తెలియదంటున్న యాజమాన్యం.. తల్లిదండ్రుల ఆగ్రహం**

**మిర్యాలగూడ,అన్వేషనేత్రం :**

చిన్నారుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన కేంద్రీయ విద్యాలయంలో పర్యవేక్షణ డొల్లతనం బయటపడింది. పాఠశాల నుంచి విద్యార్థులను ఇంటికి పంపించే సమయంలో జరిగిన తోపులాటలో ఒకటో తరగతి చిన్నారి తీవ్రంగా గాయపడిన ఘటన కలకలం రేపుతోంది. ఈ నెల 3న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో విద్యార్థులు గుంపులుగా బయటకు పరుగులు తీస్తున్న సమయంలో కత్తుల మనస్విని కిందపడగా, ఆమె భుజానికి తీవ్ర గాయమై ఎముక విరిగినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు.

**చిన్నారి గాయపడే వరకు సిబ్బంది ఏం చేస్తున్నారు....!**




పాఠశాల విడిచే సమయంలో విద్యార్థుల రద్దీ ఉంటుందని తెలిసినా.. వారిని క్రమపద్ధతిలో బయటకు పంపే ఏర్పాట్లు ఎందుకు లేవన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్నారుల కదలికలను పర్యవేక్షించాల్సిన సిబ్బంది ఎక్కడ ఉన్నారు? గేటు వద్ద నియంత్రణ ఎందుకు కనిపించలేదు? తోపులాట జరగకుండా ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదు? అనే ప్రశ్నలు ఇప్పుడు తల్లిదండ్రులను వేధిస్తున్నాయి.

**మాకు తెలియదు'.. బాధ్యత ఎవరిది?**

చిన్నారికి తీవ్ర గాయం కావడంతో తల్లిదండ్రులు క్లాస్ టీచర్, ప్రిన్సిపాల్‌ను సంప్రదించగా.. ఘటనపై తమకు తెలియదని సమాధానం ఇచ్చినట్లు వారు ఆరోపిస్తున్నారు. అసలు చిన్నారి ఎక్కడ, ఎలా పడిపోయిందో తెలియని పరిస్థితి ఉంటే.. పాఠశాలలో విద్యార్థుల భద్రతను ఎవరు పర్యవేక్షిస్తున్నారన్న ప్రశ్న మరింత తీవ్రంగా మారుతోంది.

**ప్రమాదం తర్వాత ఆసుపత్రికి.. పాఠశాల నుంచి స్పందన ఏంటి..?**

గాయపడిన చిన్నారిని తల్లిదండ్రులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. విద్యార్థికి గాయం అయిన వెంటనే పాఠశాల యాజమాన్యం వైద్య సహాయం అందించిందా? తల్లిదండ్రులకు వెంటనే సమాచారం ఇచ్చిందా? ఘటనపై పాఠశాల రికార్డుల్లో నమోదు చేశారా? అనే విషయాలు స్పష్టంగా తెలియాల్సి ఉంది.

**సీసీ కెమెరాలు పరిశీలిస్తే అసలు విషయం వెలుగులోకి**

ఘటన జరిగిన సమయానికి సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. విద్యార్థులు బయటకు వెళ్లే సమయంలో ఎంతమంది సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నారు? తోపులాట ఎలా జరిగింది? చిన్నారి ఎక్కడ పడిపోయింది? గాయపడిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్నదానిపై అధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఉంది.

**ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్**

కేంద్రీయ విద్యాలయం వంటి విద్యాసంస్థలో విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని తల్లిదండ్రులు అంటున్నారు. చిన్నారి గాయపడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యత ఎవరిదో తేల్చాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# 'క్వాంటమ్'దే భవిత



ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ టెక్నాలజీలపై బిలియన్ల డాలర్ల పెట్టుబడులు జరుగుతున్నాయి. తదుపరి కంప్యూటింగ్ విప్లవంలో ఆధిపత్యం సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక సంస్థలు పోటీపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక కీలకమైన ప్రశ్న ఇంజినీరింగ్ విద్యారంగం ముందుకు వచ్చింది. –క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అన్ని ఇంజినీరింగ్ విద్యార్థులకు తప్పనిసరి సబ్జెక్టుగా చేయాలా? భవిష్యత్తు క్వాంటమ్ టెక్నాలజీలదేనని, అందువల్ల నేటి ఇంజినీరింగ్ విద్యార్థులను ఇప్పటి నుంచే క్వాంటమ్ –రెడీగా తీర్చిదిద్దాలని కొందరు వాదిస్తున్నారు. మరోవైపు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ వంటి సాంప్రదాయ ఇంజినీరింగ్ పునాదులను బలహీనపరుస్తూ క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందరికీ బలవంతంగా రుద్దడం అకాలికమని, విద్యార్థులకు, పరిశ్రమలకు దీర్ఘకాలిక నష్టం కలిగించవచ్చని మరికొందరు హెచ్చరిస్తున్నారు. రూపంలో ఉన్న బిట్ల ద్వారా ప్రాసెస్ చేస్తాయి. క్వాంటమ్ కంప్యూటింగ్ మాత్రం క్వాంటమ్ మెకానిక్స్‌లోని సూపర్ పొజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి సూత్రాలను ఉపయోగిస్తుంది. ఇందులో సమాచారాన్ని ప్రాసెస్ చేసే ప్రాథమిక యూనిట్‌ను క్విట్ అంటారు. క్విట్లు కొన్ని పరిస్థితుల్లో ఒకేసారి అనేక సంభావ్య స్థితులను ప్రాతినిధ్యం చేయగలవు. అందువల్ల కొన్ని ప్రత్యేకమైన సమస్యలను సాంప్రదాయ కంప్యూటర్ల కంటే అత్యంత వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఔషధాల ఆవిష్కరణ, క్రిప్టోగ్రఫీ, మెటీరియల్ సైన్స్, క్లిష్టమైన ఆప్టిమైజేషన్ సమస్యలు వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదని భావిస్తున్నారు. ఐబిఎం, గూగుల్, రిగెట్టి, సై క్వంటం వంటి సంస్థలు క్వాంటమ్ హార్డ్‌వేర్ అభివృద్ధి, క్విట్ల సంఖ్య పెంపు, ఎర్రర్ కరెక్షన్ వంటి అంశాల్లో భారీ పరిశోధనలు చేస్తున్నాయి. అన్ని రంగాల్లో విస్తృతంగా ఉపయోగించగల ఫాల్ట్–టాలరెంట్ క్వాంటమ్ కంప్యూటర్లు ఇంకా పూర్తిస్థాయి వాణిజ్య స్థాయికి చేరలేదు. అంటే క్వాంటమ్ భవిష్యత్తు ఎంతో గొప్పదైనా, దాని ప్రయాణం ఇంకా కొనసాగుతూనే ఉంది. క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ మార్కెట్ ప్రస్తుతం చిన్నదే అయినప్పటికీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. వెంచర్ క్యాపిటల్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. క్వాంటమ్ సాఫ్ట్‌వేర్, క్వాంటమ్ హార్డ్‌వేర్, క్రిప్టోగ్రఫీ, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ అల్గారిథమ్స్ వంటి రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన నిపుణుల అవసరం పెరుగుతోంది. అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తించాలి. క్వాంటమ్ రంగంలో పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలు అంటే ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి క్వాంటమ్ నిపుణుడిగా మారాల్సిందే అన్నమాట కాదు. క్వాంటమ్ పరిశ్రమకు అవసరమయ్యే నిపుణుల్లో ఎక్కువ మంది గణితం, భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో బలమైన పునాది కలిగి ఉండాలి. కాబట్టి ఉద్యోగ మార్కెట్ అవసరాలను అర్థం చేసుకోకుండా అందరికీ ఒకే విధమైన సిలబస్‌ను బలవంతంగా అమలు చేయడం సరైన విద్యా విధానం కాదు. ప్రస్తుతం ప్రపంచంలోని అత్యధిక సాంకేతిక వ్యవస్థలు ఇంకా సాంప్రదాయ ఇంజినీరింగ్ పునాదులపైనే నడుస్తున్నాయి. చిప్‌ల రూపకల్పనకు ఎలక్ట్రానిక్స్ అవసరం. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీకి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అవసరం. వాహనాలు, యంత్రాలు, తయారీ పరిశ్రమలకు మెకానికల్ ఇంజినీరింగ్ అవసరం. భవనాలు, వంతెనలు, రహదారులు, మౌలిక సదుపాయాలకు సివిల్ ఇంజినీరింగ్ అవసరం. క్వాంటమ్ కంప్యూటింగ్ అభివృద్ధి చెందుతున్నందుకు ఈ రంగాల ప్రాముఖ్యత తగ్గిపోదు. పైగా క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికీ ఎలక్ట్రానిక్స్, మెటీరియల్ సైన్స్, మెకానికల్ సిస్టమ్స్, క్రయోజెనిక్స్, కంప్యూటర్ సైన్స్ వంటి అనేక సాంప్రదాయ రంగాల సహకారమే అవసరం. అందువల్ల పాత పునాదులను కూల్చి కొత్త భవిష్యత్తును నిర్మించలేం. కుటుంబ రాజకీయాలతో ఎన్నాళ్లీ కుంటినడక? క్వాంటమ్ కంప్యూటింగ్‌ను లోతుగా అర్థం చేసుకోవడానికి లీనియర్ ఆల్జీబ్రా, కాంప్లెక్స్ నంబర్స్, ప్రాబబిలిటీ, మ్యాట్రిక్స్ థియరీ, క్వాంటమ్ మెకానిక్స్ వంటి అంశాల్లో మంచి పునాది అవసరం. ఈ ప్రాథమిక అంశాల్లోనే అనేక మంది ఇంజినీరింగ్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో, సరైన అకడమిక్ తయారీ లేకుండా క్వాంటమ్ కంప్యూటింగ్‌ను తప్పనిసరి చేస్తే అది అర్థం చేసుకునే సబ్జెక్టుగా కాకుండా కేవలం పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి గుర్తుపెట్టుకునే మరో సబ్జెక్టుగా మారిపోయే ప్రమాదం ఉంది. అది విద్యార్థుల్లో ఆసక్తిని పెంచదు; భయాన్ని, నిరుత్సాహాన్ని మాత్రమే పెంచుతుంది. క్వాంటమ్ కంప్యూటింగ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం కూడా సరైంది కాదు. అదే సమయంలో దానిని అందరికీ ఒకే స్థాయిలో తప్పనిసరి చేయడం కూడా హేతుబద్ధం కాదు. అందువల్ల ఒక బహుస్థాయి విద్యా విధానం అవసరం. మొదటి స్థాయి: అన్ని ఇంజినీరింగ్ విద్యార్థులకు క్వాంటమ్ టెక్నాలజీపై ప్రాథమిక అవగాహన. రెండవ స్థాయి: ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఎలక్టివ్ కోర్సులు. మూడవ స్థాయి: ప్రతిభావంతులైన విద్యార్థులకు మైనర్, స్పెషలైజేషన్ లేదా అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్‌లు. నాలుగవ స్థాయి: పరిశోధనాసక్తి ఉన్న విద్యార్థులకు క్వాంటమ్ అల్గారిథమ్స్, క్వాంటమ్ హార్డ్‌వేర్, క్వాంటమ్ కమ్యూనికేషన్ వంటి ప్రత్యేక పరిశోధనా అవకాశాలు. దీనికి ముందు అధ్యాపకులకు విస్తృతమైన శిక్షణ ఇవ్వాలి. గణితం, భౌతికశాస్త్రం వంటి పునాది అంశాలను బలోపేతం చేయాలి. పరిశ్రమలు, ఐఐటీలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచాలి.

# సింగరేణికి మరో ఆరు గనులు!



**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 –25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

# చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

**హైదరాబాద్,**

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్స్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

## కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

**హైదరాబాద్,**

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ–కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న–సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

### ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్–టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్‌సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

### అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ–పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

### మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్–నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ర్టాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్టులనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రేపటి నుంచి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

## విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్‌ఎన్‌ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్‌ఎన్‌ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్‌ఎన్‌ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.



# గిర్నిబావిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహాకు వినతిపత్రం



**నర్సంపేట,అన్వేషనేత్రం సెప్టెంబర్ 09 :**

ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

నర్సంపేట నియోజకవర్గంలోని గిర్నిబావి గ్రామం, దాని పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, గిర్నిబావిలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వినతిపత్రం సమర్పించారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడం, అత్యవసర వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం మరియు ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిపాదనను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# తపస్‌లోకి మిర్యాలగూడ పీఆర్‌టీయూ నేతలు, ఉపాధ్యాయుల చేరికలు

**నల్లగొండ /మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సిద్ధాంతాలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం చేస్తున్న కృషికి ఆకర్షితులై మిర్యాలగూడ డివిజన్‌కు చెందిన పలువురు పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు తపస్‌లో చేరారు. డివిజన్ ఇన్‌చార్జి తలకొల



శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్ నుంచి సభ్యత్వాలను స్వీకరించారు. మిర్యాలగూడ డివిజన్‌లో బలమైన నాయకులుగా గుర్తింపు పొందిన గుడిపాటి కోటయ్య, ధీరావత్ నర్సింహానాయక్ ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన అలుగోముల శ్రీనివాస్, డొంకల వెంకటేశ్వర్లు, చిలుక నరేందర్‌రెడ్డి, కర్నాటి రామిరెడ్డి, చనుమోలు లక్ష్మీనారాయణ, ధారగాని జనార్ధన్, బంటు నాగేందర్, బీసం వెంకటేశ్వర్లు, శ్రీను నాయక్, ధూపాటి రాజశేఖర్, నిమ్మనగోటి నాగమణి, ఆవుల వెంకటేశ్వర్లు, దాసరాజు మధు కోడి, చంద్రశేఖర్ తపస్ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు దేశం, ధర్మం, సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు ఇరుగు శ్రీరామ్, యామిని వెంకటేశ్వర్లు, కొండ లింగయ్య, సాకేత్ రాము, వివిధ మండలాల తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వినాయక ఉత్సవాల్లో గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

## రౌడీ షీటర్లకు నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి హెచ్చరిక

నల్గొండ,సెప్టెంబరు 9(అన్వేషనేత్రం ప్రతినిధి): వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం



కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి హెచ్చరించారు. నల్గొండ పట్టణంతో పాటు సబ్




డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి గొడవలు, అల్లర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని రౌడీ షీటర్లకు సూచించారు. బుధవారం నల్గొండ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో రౌడీ షీటర్లకు డీఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. నల్గొండ వన్‌టౌన్ పరిధిలో 75 మంది, సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 150 మంది రౌడీ షీటర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వారు ఇకపై నేర ప్రవృత్తిని పూర్తిగా విడిచిపెట్టి, చట్టాన్ని గౌరవిస్తూ సాధారణ పౌరులుగా ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. వినాయక ఉత్సవాల సమయంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, గొడవల్లో జోక్యం చేసుకోవడం, అల్లర్లకు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే పీడీ చట్టం కింద కేసులు నమోదు చేయడంతో పాటు ఇతర కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని తెలిపారు. నేరాలకు దూరంగా ఉంటూ కుటుంబంతో కలిసి గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా పోలీసులు సహించబోరని డీఎస్పీ శివరాం రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో నల్గొండ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, ఎస్ఐలు సైదాబాబు, శివప్రసాద్, ముత్తయ్య, పోలీస్ సిబ్బంది షకీల్, శంకర్, అంజయ్య, బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల గౌరవాన్ని అవమానిస్తే చూస్తూ ఊరుకోం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ /హైదరాబాద్, సెప్టెంబర్ 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి): సభ్య సమాజం తలదించుకునేలా దళితుల పట్ల వివక్ష చూపడం ఏమాత్రం సమర్థనీయం కాదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గౌరవ స్పీకర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తే.. దానికి నిరసనగా దళిత సోదరులు ఆందోళన చేస్తే.. వారిపై 'శుద్ధి కార్యక్రమం' చేయడం ఏ రాజకీయ సంస్కృతి అని మంత్రి ప్రశ్నించారు. ఇది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, యావత్ దళిత సమాజాన్ని అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన గౌరవం, సమాన హక్కులు కల్పించిందని గుర్తుచేసిన కోమటిరెడ్డి.. అధికారం మారొచ్చు, పార్టీలు మారొచ్చు, ప్రభుత్వాలు మారొచ్చు.. కానీ రాజ్యాంగం కల్పించిన సమానత్వం మాత్రం మారదన్నారు. దళితుడిగా పుట్టడం తప్పు కాదని, దళితుడిని అవమానించడం తప్పని, ఈ



విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న పరిణామాలు కూడా రాజకీయ వ్యవస్థలోని పరిస్థితులకు అద్దం పడుతున్నాయని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న కార్యక్రమం అనంతరం వేదికను 'శుద్ధి' చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఖర్గే ర్యాలీ అనంతరం హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించారనే ఆరోపణలు రాజకీయ వివాదానికి దారితీశాయని పేర్కొంటూ.. దేశానికి దిశానిర్దేశం చేయాల్సిన ఢిల్లీలోనే ఒక దళిత నేత కూర్చున్న వేదికను మరుసటి రోజు శుద్ధి చేసే పరిస్థితి వస్తే.. మనం ఏ యుగంలో ఉన్నామని ప్రశ్నించారు. ఇది ఎవరి మనస్తత్వం, ఇది ఏ రకమైన రాజకీయ సంస్కృతి అని ఒక్కసారి ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు. దళితులు మాట్లాడితే తప్పా? దళితులు ప్రశ్నిస్తే తప్పా? దళితులు నిరసన వ్యక్తం చేస్తే తప్పా? దళిత నాయకుడు వేదికపై కూర్చుంటే ఆ వేదికను శుద్ధి చేయాలా? అని ప్రశ్నించారు. ఇలాంటి ఆలోచనలు ఇంకా సమాజంలో ఉండటం అత్యంత బాధాకరమన్నారు. ఇది ప్రజాస్వామ్య భారతదేశమని, కుల వివక్షకు, అంటరానితనానికి చోటు లేని రాజ్యాంగ భారతదేశమని మంత్రి స్పష్టం చేశారు. కులం పేరుతో ఎవరినైనా అవమానిస్తే సహించేది లేదని కోమటిరెడ్డి హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి చర్యను ప్రశ్నిస్తామని, అణగారిన వర్గాల గొంతుకను అణచివేయాలని చూసే వారికి ప్రజాస్వామ్యమే సమాధానం చెబుతుందని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శలు, భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత అవమానాలకు, కుల వివక్షకు, దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలకు స్థానం ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డ మీదైనా.. ఢిల్లీ గడ్డ మీదైనా.. దళితుల గౌరవాన్ని అవమానిస్తే మౌనంగా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. రాజ్యాంగం ముందు అందరూ సమానమేనని, దళితుల గౌరవం విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోమని స్పష్టం చేశారు. కుల వివక్షను అంతం చేసి, సమానత్వాన్ని కాపాడే సమాజాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# దివ్యంగుల సెల్ అధ్యక్షులు గా ఏమిరెడ్డి.శంకర్ రెడ్డి నియామకం

**నేరేడుచర్ల:- సెప్టెంబర్ 9 అన్వేషనేత్రం**


జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీమతి.చల్ల.శ్రీలత రెడ్డి జిల్లాలో వివిధ మోర్చాలు,సెల్ ల నియామకంలో భాగంగా దివ్యాంగుల సెల్ జిల్లా కన్వీనర్ గా నేరేడుచర్ల బీజేపీ పట్టణ నాయకులు ఏమిరెడ్డి.శంకర్ రెడ్డి ని నియమించడం జరిగింది.గతంలో పార్టీ లో విద్యార్థి సంఘం ాదీవ్రూ నుండి ఇప్పటి వరకు పార్టీ కి చేసిన సేవలు మరియు దివ్యాంగుల హక్కుల కోసం చేసిన



పోరాటం ని గుర్తించి పదవిని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి ఇంతపెద్ద బాధ్యత అప్పించినందుకు జిల్లా అధ్యక్షులు శ్రీమతి చల్ల.శ్రీలత రెడ్డి గారికి,జిల్లా కమిటీకి,సహకరించిన నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి గారికి వివిధ మండల అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ ఆదేశాల మేరకు దివ్యాంగుల (వికలాంగుల) హక్కుల కోసం,అదేవిదంగా సామాజిక పింఛన్ దారుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తాం అని,రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది అన్ని అప్పుడు అన్ని వర్గాల వారికి సామజిక న్యాయం జరుగుతుంది అని పేర్కొనడం జరిగింది.










# కాళోజీ చిత్రపటానికి ఘన నివాళులు సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అన్వేషనేత్రం:

ప్రజాకవి,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ముఖ్యమంత్రి తో పాటు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

# నల్గొండ కొత్త బస్టాండ్ నమూనా




నల్లగొండ,అన్వేషనేత్రం:

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహాయంతో, సుమారు రూ.54 కోట్లతో నల్గొండలో నూతన బస్టాండ్ నిర్మాణం త్వరలో చేపట్టనున్నారు.ఆధునిక వసతులతో, సుందరమైన రూపకల్పనతో నిర్మించనున్న ఈ నూతన బస్టాండ్ నల్గొండ నగర అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనుంది.అభివృద్ధి దిశగా నల్గొండ...ఆధునిక బస్టాండ్‌తో సరికొత్త రూపం.

# నల్గొండ బస్‌స్టాండ్‌కు మోక్షం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నూతన బస్టాండ్‌కు మార్గం సుగమం**




నల్లగొండ,అన్వేషనేత్రం :

నల్లగొండ బస్టాండ్ ను ఆధునిక వసతులతో 54 కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్‌గా రెనోవేషన్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం,నూతన బస్టాండ్ నిర్మాణానికి 49,280 చదరపు అడుగుల బిల్ట్అప్ ఏరియా..32,000 చదరపు అడుగుల బేస్‌మెంట్ పార్కింగ్ సౌకర్యం..పన్నులు మినహాయించి నిర్మాణ వ్యయం సుమారు రూ.54 కోట్లు శాంక్షన్...నూతన బస్టాండ్‌కు సంబంధించిన నమూనా నా భూతో నా భవిష్యత్తు అనేలా డిజైన్ ..నల్గొండ కార్పొరేషన్ అభివృద్ధిలో మరో ముందడుగు..నూతన బస్టాండ్ ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ..ఆధునిక హంగులతో బస్టాండ్ రూపుదిద్దుకోనుండటంతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తా అన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

హైద్రాబాద్,అన్వేషనేత్రం :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు అంశాలతో పాటు ఆలేరు నియోజకవర్గంలో కొనసాగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలపై ముఖ్యమంత్రితో బీర్ల అయిలయ్య గారు చర్చించారు.

ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలు, ప్రజల అవసరాలు, పెండింగ్ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్ని అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ,ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# తాత మధుని భర్తరఫ్ చేయాలి: డాక్టర్ పిడమర్తి రవి






అన్వేషనేత్రం, హైదరాబాద్:

అసెంబ్లీ నడిపించే నాయకులు, రాజ్యాంగబద్ధమైన వ్యక్తులు స్పీకర్ ప్రసాదు ని అసభ్య పదజాలంతో,బూతులతో మాట్లాడిన ఖమ్మం స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి పక్కలగడ్డ శేఖర్ డిమాండ్ చేశారు. హైదరాబాదులో మాట్లాడుతూ గతంలో ఈయన అమెరికాలో సమైక్యాంధ్ర సంఘానికి నాయకుడుగా వ్యవహరించి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశాడు ఆ తర్వాత ఇండియాకు వచ్చి ఖమ్మంలో రాజకీయాలు చేస్తూ కేసీఆర్ మోచేతి నీళ్లు తాగి రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ ల్యాండ్ పదవులు తీసుకుని తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం చేసిండు అదేవిధంగా ఇప్పుడు గౌరవ మండలి సభ్యుడుగా ఉండి స్పీకర్ని దూషించిండు కనీసం సౌజన్య సంస్కారం లేని వ్యక్తి అమెరికాలో ఓటర్ల పని చేసిండా చిప్పలు కడిగిండా బంకులలో పనిచేసిన ఒక ఎమ్మెల్యే సాయి ఉండి పబ్బులో కూడా చేసినట్టుగా వాటర్ ట్యాంక్ దగ్గర కూడా చేసినట్టుగా ఆయన వ్యవహారం ఉంది ఇటువంటి వ్యక్తి అసెంబ్లీలో మండలలో ఉండడానికి అర్హత లేదు అతనిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన్ని భర్తలకు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా అన్నారు.

# కేసీఆర్ ఇల్లును పసుపు నీళ్లతో శుద్ధి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

**రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యాలయాలు,ఇళ్లు ముట్టడిస్తాము--డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**




హనుమకొండ, సెప్టెంబర్ 9 :

దళిత స్పీకర్‌ను అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో కేసీఆర్ ఫార్మ్‌హౌస్‌కు వెళ్లిన దళిత నాయకుల పట్ల వివక్ష చూపుతూ పసుపు నీళ్లతో ప్రదేశాన్ని శుద్ధి చేయడం అత్యంత అవమానకరమైన చర్య , ప్రోత్సహించిన కేసీఆర్ ని శిక్షించాలని అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. దళితులు వచ్చినందుకు శుద్ధి చేయడం అంటరానితనాన్ని ప్రోత్సహించే చర్యగా కనిపిస్తోందని, ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా బీఆర్ఎస్‌లో ఉన్న దళిత నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు ఇతర నాయకులు ఈ ఘటనను ఖండించి దళితుల ఆత్మగౌరవం కోసం నిలబడాలని డాక్టర్ రామకృష్ణ పిలుపునిచ్చారు.దళితులను అవమానించే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ ఘటనకు బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి విజయ్ రమేష్ మహేష్ రాజు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైల్వే అభివృద్ధికి భారీ ఊతం

**సికింద్రాబాద్--కాజీపేట మల్టీ ట్రాకింగ్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్**

**కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

(హనుమకొండ,అన్వేషనేత్రం):



తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్ర మంత్రివర్గం అత్యంత కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ?10,021 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 540 కిలోమీటర్ల మేర ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 2029--30 నాటికి ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేలా సమగ్ర చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు.

విజ్ఞప్తికి సానుకూల స్పందన: తెలంగాణకు సంబంధించి సికింద్రాబాద్ (ఘట్‌కేసర్)--కాజీపేట మధ్య 110 కిలోమీటర్ల మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు ఆమోదం లభించడం రాష్ట్ర రైల్వే రంగానికి మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ఆవశ్యకతపై గతంలో తాను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను వ్యక్తిగతంగా కలసి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు తెలంగాణకు కలిగే ప్రయోజనాలను వివరించి వినతిపత్రం సమర్పించినట్లు గుర్తుచేశారు. తమ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి ఆమోదం తెలపడంపై ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.

రవాణా సామర్థ్యం పెంపు -- కనెక్టివిటీ: పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రైళ్ల రద్దీ తగ్గి, రవాణా సామర్థ్యం పెరుగుతుందన్నారు. దీనివల్ల యాదగిరిగుట్ట, భువనగిరి కోట, సురేంద్రపురి, స్వర్ణగిరి వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగై, ఉపాధి, వ్యాపార అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు.పారిశ్రామిక పురోగతి -- పర్యావరణ పరిరక్షణ: అదనంగా 47 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యం పెరగడం వల్ల బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు పరిశ్రమలకు రవాణా సౌలభ్యం లభిస్తుందన్నారు. అలాగే రోడ్డు రవాణాపై ఒత్తిడి తగ్గి, సుమారు 8 కోట్ల లీటర్ల చమురు దిగుమతులు ఆదా అవ్వడమే కాకుండా 42 కోట్ల కిలోల కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని వివరించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి మరిన్ని రైల్వే సౌకర్యాలు, మౌలిక వసతులు తీసుకురావడానికి భవిష్యత్తులోనూ నిరంతరం కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# వేయిస్తంభాల ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ,అన్వేషనేత్రం సెప్టెంబర్ 09:



చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 14 నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న నవరాత్రి మహోత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఎంపీ ఆకాంక్షించారు. కరపత్ర ఆవిష్కరణకు ముందు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆలయంలోని శ్రీ రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎంపీకి తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: ఆధ్యాత్మిక, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన వేయిస్తంభాల ఆలయంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఎంపీ కోరారు. పక్కా ఏర్పాట్లు చేయాలి: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, ఆలయ నిర్వాహకులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధానితో పాటు ఇతర ఆలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సభా గౌరవాన్ని మంటగలపొద్దు.. స్పీకర్ పదవిని గౌరవించాలి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



కాళోజీ స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించాలి.. మహిళా పోలీసుల పట్ల దురుసు ప్రవర్తనపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

హనుమకొండ, అన్వేషనేత్రం సెప్టెంబర్09 :

శాసనసభలో స్పీకర్ స్థాయిలో ఉన్న వ్యక్తిపై అనుచిత, అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలను దిగజార్చడమేనని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్రంగా ఖండించారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని కాళోజీ విగ్రహానికి ఎంపీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ సేవలను, ఆయన సాహిత్య ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.

అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడారు.

స్పీకర్ పదవిని గౌరవించాలి: స్పీకర్ ఏ కులం, ఏ మతానికి చెందిన వ్యక్తి అన్నది కాకుండా, ఆ కుర్చీని మరియు రాజ్యాంగబద్ధమైన పదవిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. అనుచిత పదజాలం ఉపయోగించిన వారు తమ తప్పును తెలుసుకుని కూడా క్షమాపణ చెప్పేందుకు ముందుకు రాకపోవడం విచారకరమన్నారు.

నాయకత్వ లక్షణం క్షమాపణ చెప్పడమే: ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరించాల్సిన అసెంబ్లీలో ఇలాంటి పదజాలానికి తావివ్వడం ఎవరూ హర్షించరని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కేసీఆర్ ఇలాంటి భాషను గతంలో ఎప్పుడైనా ప్రోత్సహించారా? పార్లమెంట్లో గానీ, అసెంబ్లీలో గానీ ఇలాంటి పదజాలం వినడం జరిగిందా? అని ప్రశ్నించారు. తప్పు జరిగితే అంగీకరించి క్షమాపణ చెప్పడం నాయకత్వ లక్షణమని, దాంతో గౌరవం తగ్గదని వ్యాఖ్యానించారు. మహిళా పోలీసుల పట్ల అమర్యాదపై చర్యలు: మహిళా పోలీసు సిబ్బందితో వ్యవహరించే తీరుపైనా ఎంపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా కానిస్టేబుల్ అయినా, ఉన్నతాధికారి అయినా ప్రతి మహిళను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమన్నారు. మహిళా పోలీసుల సమక్షంలో కేటీఆర్, హరీష్ రావు చొక్కాలు విప్పడం, ఆందోళన సమయంలో వ్యవహరించిన తీరు తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రశ్నించండి -- కాలయాపన చేయకండి: "ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటే అసెంబ్లీలో ప్రశ్నించండి.. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది" అని అన్నారు. ప్రజాధనంతో నడిచే శాసనసభ సమావేశాలను అడ్డుకోవడం, కాలయాపన చేయడం ద్వారా ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. చట్టసభల్లో టీషర్టులపై రాతలు, ప్లకార్డులు వంటి వాటికి నిబంధనల ప్రకారం అనుమతి ఉండదని గుర్తుచేశారు. జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు: మహిళా సాధికారత గురించి మాట్లాడుతున్న సమయంలో, చట్టాన్ని అమలు చేసే మహిళా పోలీసులే ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటే భవిష్యత్తులో వారు విధులు నిర్వహించేందుకు భయపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తాను జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేటీఆర్, హరీష్ రావులను కమిషన్ ముందు హాజరుపరిచి వివరణ కోరాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. అలాగే తెలంగాణ డీజీపీ, పోలీస్ కమిషనర్, అసెంబ్లీ సెక్రటేరియట్ కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాళోజీ రచనలు నేటి తరానికి దిక్సూచి: కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల ఆవేదనకు, పోరాట స్ఫూర్తికి ప్రతిరూపమని ఎంపీ అన్నారు. అన్యాయాలు, సామాజిక అసమానతలపై తన కలాన్ని అస్త్రంగా మలిచి ప్రజల్లో చైతన్యం నింపారని కొనియాడారు. ప్రజాకవి పుట్టిన నేలలో ప్రజాప్రతినిధిగా ఉండటం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని, నేటి తరం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# స్పీకర్ కి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పై చట్టప్రకారం ఖఠిన చర్యలు తీసుకోవాలి!**

**నల్లగొండ, అన్వేషనేత్రం:**



దళిత అసెంబ్లీ స్పీకర్ ను ఉద్దేశిస్తూ అవమానకరంగా,జుగుప్సాకరమైన పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి ..!ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ మరియు కేటీఆర్ లు కూడా దళిత జాతికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిజెపి ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ డిమాండ్ చేశారు.దళిత జాతికి చెందిన స్పీకర్ ని అవమానించడం అంటే మొత్తం దళిత సమాజాన్ని అవమానించడమే అని తెలియజేస్తూ ఇలాంటి సంఘటనలు జరగడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్యగా భావిస్తున్నమంటూ, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# తెలంగాణ పాలన గాడి తప్పు తుంది:తక్షణమే కాపాడుకోవాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న కేదాసి మోహన్**

**హైదరాబాద్, అన్వేషనేత్రం :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పై మాట్లాడుతున్న దళిత సామాజిక ఉద్యమ నేత దళిత రత్న కేదాసి మోహన్.గాడి తప్పుతున్న తెలంగాణ పాలనను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది దళిత రత్న కేదాసి మోహన్.హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పాలన గాడి తప్పుతోందని, ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడం లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న కేదాసి మోహన్ అన్నారు.బుధవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన మాదిగ, మాదిగ ఉపకులాలు, గిరిజన, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారంలో సరైన వాటా దక్కడం లేదన్నారు.

రాష్టంలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజా సంక్షేమం సామాజిక న్యాయం గాలికి వదిలేసి వీధి రౌడీల్లా కొట్లాడుకుంటూ గౌరవ స్పీకర్ గారిని అవమాన పర్చడం అంతటితో ఆగకుండా వారి తల్లిని కూడా వదలకుండా సభ్య సమాజం తల దించుకునేలా మాట్లాడుతున్నారు ఇది ఇలాగే కొనసాగితే నల్లాల కాడ ఆడవాళ్లు తిట్టుకొని కొట్లాడుకునేల అసెంబ్లీ ప్రాంగణం మారె ప్రమాదం ఉంది ప్రజా స్వామ్యాన్ని రాజ్యాంగా బద్దంగా కాపాడాల్సిన పాలకులు కూనిచేస్తున్నారు కాబట్టి దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజల పైన ఉన్నది అని మోహన్ మాదిగ అన్నారు.అలాగే ఎమ్మార్పిస్ రాష్ట్ర కమిటీ పక్షాన కొన్ని డిమాండ్లు అమలు చేయాలని కోరారు.

ప్రధాన డిమాండ్లు:

సామాజిక న్యాయం ఎస్సీ వర్గీకరణ జరిగినప్పటికి అనేక సంవత్సరాలుగా ఆర్థికంగా వెనకబడిన దళిత వర్గాల వారికి ఆత్మగౌరవంతో కూడిన ఆర్థిక అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేసి దళితులకు న్యాయం చేయాలి.

డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలి

రాష్టంలోని అర్హులైన ప్రతి దళితునికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి.రైతు సంక్షోభం: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. పంటలకు మద్దతు ధర కల్పించే చట్టం తేవాలి. గతంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన మోసాలను బూభారతి ద్వారా పరిష్కరించాలి.

ఉచిత విద్య, వైద్యం:

కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను పటిష్టంగా అమలు చేయాలి. ప్రతి మండలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.తెలంగాణ అంటే కేవలం భూభాగం కాదు, అది ఆత్మగౌరవ పోరాటం. ప్రజలే పాలకులు కావాలి. అధికారం గుడిసెల్లో ఉండాలి. అప్పుడే కాళోజి, ప్రొఫెసర్ జయశంకర్ కన్న కలల తెలంగాణ సాకారమవుతుందిఅని కేదాసి మోహన్ పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే ఎమ్మార్పీఎస్ విద్యార్థి, రైతు సంఘాలతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు



**అన్వేషనేత్రం హైదరాబాద్ :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,బాలానగర్ ఏసీపీ కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుకట్పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింధి పుష్పారెడ్డి ,ఏ బ్లాక్ అధ్యక్షులు పీ. నాగిరెడ్డి,పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పులి శివకుమార్ గౌడ్,బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్, డీసీసీ అధికార ప్రతినిధి ఏ. మధుమోహన్, కుకట్పల్లి డివిజన్ ప్రెసిడెంట్, ప్రెసిడెంట్ కావేటి నాగార్జున గారు, యువజన కాంగ్రెస్ నాయకుడు కిట్టూ గారు,సత్యపాల్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

# అనిల్ కుమార్ యాదవ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**అన్వేషనేత్రం, హైదరాబాద్:**




ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో,తన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు,తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్.. అంజన్ కుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకం హామీని నెరవేర్చండి

## -టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**హైదరాబాద్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 09 :**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా, ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన ఆరోగ్య పథకం హామీని ఇంతవరకు నెరవేర్చకపోవడం విచారకరమని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని




తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ కోరారు.బుధవారం నాడు ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి ఫంక్షన్ హాలులో జరిగిన, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆదిలాబాద్ జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రాష్టంలో ఎనిమిదేళ్లుగా జేహెచ్ఎస్ పథకం అమలుకాకపోవడంతో అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతమని విరాహత్ అలీ ఆందోళన వ్యక్తం చేసారు. కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక, ఇప్పటికే వందల సంఖ్యలో జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన విచారం వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని తాము పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి ఫలితం మాత్రం లేదన్నారు. ఇప్పటికైనా ఆరోగ్య పథకాన్ని అమలుచేసి జర్నలిస్టుల ప్రాణాలకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల మంజూరీలో కలెక్టర్లు తిరకాసులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే అలాంటి వైఖరికి స్వస్తి పలికి కార్డులను మంజూరీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జర్నలిస్టుల పట్ల వ్యవహరిస్తున్న వైఖరిని ఆయన ఖండించారు. జిల్లాలో 15మంది జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా, వారికి మంజూరు అయిన అక్రెడిటేషన్ కార్డులను లాక్కోవడం సహించరానిదన్నారు. వెంటనే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్టులపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో విచారణ జరిపించడం సహించరానిదని విరాహత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఈ ఇద్దరు అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేసారు. జర్నలిజం వృత్తి పట్ల సమాజంలో విశ్వాసం సన్నగిల్లుతున్న నేటి పరిస్థితుల్లో, పవిత్రమైన మీడియా వృత్తికి పూర్వ వైభవం దక్కించేందుకు గాను నైతిక విలువలతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉంటుందని ఆయన సూచించారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లాలో తమ సంఘం ఎంతో బలోపేతంగా ఉందని, అయితే సభ్యుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా జిల్లా నూతన కమిటీ చిత్తశుద్ధితో సేవలందించాలని ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



ఎలగందుల రవీందర్, ప్రకాష్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం నాయకుడు హన్మంత్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, కార్యదర్శి దేవేందర్ లతో పాటు జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది జర్నలిస్టులు హాజరయ్యారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ప్రజా గాయని వేముల పుష్ప





**నకిరేకల్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 09:**

నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం బొయగుబ్బ గ్రామానికి చెందిన గురిజ పరమేశ్ మనుమరాలి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క..చిన్నారిని నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు.

# దళితుల జోలికొస్తే చిరి చింతక్ కడ్తామ్

**ఖాబర్దార్ కేసిఆర్ ఖబర్దార్ తాత మధుసూదన్**

**కాంగ్రెస్ పార్టీ యస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శిమాసనగారి నాగరాజు మాదిగ**

**హైదరాబాద్,అన్వేషనేత్రం :**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి మాసనగారి నాగరాజు మాదిగ మాట్లాడుతూ కేసిఆర్ ఆలోచల్ని బి.ఆర్.యస్ పార్టీని పాతలానికి తొక్కిపెడ్తమని హెచ్చరించడం జరిగింది.తన అనుచరులతో దళితులపై చేసినటువండి దాడులని, అవమానల్ని తీవ్రంగా కండిస్తునాం సెప్టెంబర్ 7 న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల మొదటి రోజు,బి ఆర్ యస్ ఎమ్మెల్యేలు బ్లాక్ టీషర్ట్స్ వేసుకుని వచ్చారని పోలీసులు అడ్డుకున్నారు. ఆ సమయంలో బి.ఆర్ యస్ ఎమ్మెల్సీ తాతా మధు / తాతా మధుసూదన్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని ఉద్దేశించి తీవ్ర అనుచిత,అభ్యంతరకర పదజాలంతో దూషించాడం చూసి సభ్య సమాజం తల దించుకుంది. దళితులంటే బి.ఆర్.యస్ పార్టీ కేసీఆర్ కు ఇంత చులకన ఎందుకు, ఇంక ఎంత మంది దళిత నాయకులను అవమానిస్తావు మీ చెంచాల్తో.ఇంక ఎంత కాలం అవమానిస్తుంటావు ఇదేనా మీ బుద్ధి, ఇదేనా మీ నాయకత్వశీ ఖబర్దార్ బి.ఆర్.యస్ చెంచాలారా.దళితుల జోలికొస్తే చిరి చింతక్ కడ్తామ్ ఖాబర్దార్ కేసిఆర్ . ఖబర్దార్ తాత మధుసూదన్.దళిత సమాజం 59 కులాలాలం గమనిస్తునాం మీ వైఖరినీ. పాతలానికి తొకేస్తాం మీ ఆలోచల్ని మీ పార్టీని. రాసి పెట్టుకో కెసిఆర్. ఇంత కండ కావురమా మీ చెంచాలకు మేము లేకుంటే మీకు బతుకే లేదు.యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసి దళితుని ముఖ్యమంత్రి చేస్తానని, తెలంగాణ వొచ్చినాక కాపలా కుక్కలాగా ఉంటానని చేపి ఛిగ్గులేని మాటలు చెప్పి తమరే ముఖ్యమంత్రి అయిత్తిరి నువేమన్న దళితునికి పుట్టినవా కె సి ఆర్ .మేము మీలాగా మాట్లాడితే వినలేక ఈ భూమిద ఉండరు. ఇది స్వాతంత్ర ప్రజాస్వామ్యం నీ ఇళ్లు కాదు. మా తడకేందో చూపిస్తాం మీ పార్టీలో మా దళిత సమాజం అన్ని గమనిస్తున్నారు సమయం ఆసన్నమైన్సపుడు మా తో పెట్టుకుంటే ఎట్లుంటాడో అర్థమైతది. ఇప్పటికైనా ఫామ్ హౌజ్ నుండి అసంబ్లీకి వొచ్చి తెలంగాణ దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలి అన్ని హేచ్చరించారు




# దళిత సంఘాలను అవమానిస్తే సహించేది లేదు... దళిత సంఘాలు



**నకిరేకల్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 09:**

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా కెసిఆర్ కుట్రలో భాగంగానే, అసెంబ్లీ ముందు గారడి వేషాలు ఆ గ్రామాల్లో భాగంగానే దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అనరాని మాటలు అంటూ దూషించిన బిఆర్ఎస్ నాయకులను చట్ట ప్రకారం శిక్షించాలి..కేసీఆర్ కుట్రలో భాగంగానే దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించిన సందర్భంగా ఆ వాక్యాలను కడిస్తూ ప్రభుత్వ విప్ నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో ఫామ్ హౌస్ బుట్టలో భాగంగా చావు డబ్బు నిరసన తెలిపితే అహంకార పూరితమైన దొర అనుచరులు దొర నడిచిన దారిలో దళితులు నడిచినరు అనే అవమాని పసుపు నీళ్లతో కడగడాన్ని ఈ దళిత సమాజం బిఆర్ఎస్ పార్టీని క్షమించదు ఈ ఘటన దళిత సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తూ రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బందు పెడతామంటూ దళిత సంఘాలు హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం పశుపతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జిల్లా పృథ్వీరాజ్, జువ్విగూడెం సర్పంచ్అనిల్ కుమార్, తిరుమలగిరి సర్పంచ్ బోడ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, వీరన్న యువసేన అధ్యక్షులు మాదాసు నరసింహ, మేడి అశోక్ చెరువుగట్టు గుట్ట ఆలయ డైరెక్టర్ మహేష్, చింత మనోజ్ కాలపాక శివ భాషపాక మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల ఈ వివక్ష, అవమానాలు ఎందుకు...?

**మనం ఏ యుగంలో ఉన్నా...! మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**అన్వేషనేత్రం,హైదరాబాద్ :**



సభ్య సమాజం తలదించుకునేలా తెలంగాణలో గౌరవ స్పీకర్ పై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు దానికి నిరసనగా దళిత సోదరులు నిరసన వ్యక్తం చేస్తే శుద్ధి కార్యక్రమమా...? అలాగే ఢిల్లీలో బీజేపీ వ్యవహరించిన తీరు కూడా ఆలోచించాల్సిన అంశం. ఖర్గే కూర్చున్న వేదికను మరుసటి రోజు శుభ్రం చేసే స్థాయికి వెళ్లడం ఏ రకమైన రాజకీయ సంస్కృతి దళితుల పట్ల ఈ వివక్ష, అవమానాలు ఎందుకు? మనం ఏ యుగంలో ఉన్నాం? ఒక్కసారి ఆలోచించుకోవాలి.రాజ్యాంగం కల్పించిన గౌరవాన్ని, సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

# కాలికామాత అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**నకిరేకల్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 09:**

నకిరేకల్ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ కాలికామాత అమ్మవారి ఆలయ శంకుస్థాపన పనులకు హాజరైన ప్రజా గాయిని, ఉద్దీపన ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి అవ్వాలని ఆకాంక్షించారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక


# ఆట





## సీఎస్కే కెప్టెన్ మార్పు తప్పదా?


జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత సారథి రుతురాజ్ గైక్వాడ్‌ను తప్పించి, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌కు పగ్గాలు అప్పగించాలని ఫ్రాంచైజీకి సూచించారు. గత మూడు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా ప్లేఆఫ్స్ అర్హత సాధించడంలో విఫలమైంది. మరోవైపు 2026 సీజన్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత ప్రదర్శన కూడా తీవ్ర విమర్శలకు దారితీసింది. పవర్‌ప్లేలో అత్యంత తక్కువ స్ట్రైక్ రేట్ నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచిన రుతురాజ్, 28 సగటుతో కేవలం 337 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ క్రమంలో శాంసన్ జట్టులోకి రావడంతో నాయకత్వ బాధ్యతలు ఆయనకే అప్పగించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. సీఎస్కే ఎప్పుడూ స్థిరత్వానికి ప్రాధాన్యమిస్తుందని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోదని గుర్తుచేసిన రమేశ్.. తాజా పరిస్థితుల దృష్ట్యా మార్పు అనివార్యమని పేర్కొన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మాట్లాడిన ఆయన.. "కెప్టెన్సీ మార్పు అవసరమా లేదా అనే అంశంపై సీఎస్కే పలు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు కనిపిస్తోంది. సంజూ శాంసన్ ఒక అద్భుతమైన టీమ్ ప్లేయర్ కాబట్టి అతడి పేరును తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ కెప్టెన్సీని మార్చాలనుకుంటే శాంసన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లకు సారథ్యం వహించిన సంజూ 33 విజయాలు సాధించి, 50 శాతం విజయాల రేటును కలిగి ఉన్నాడు. అతని కెప్టెన్సీలోనే రాజస్థాన్ రాయల్స్ ఫైనల్‌కు చేరడంతో పాటు మరోసారి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అయితే కేవలం సంజూను కెప్టెన్ చేసినంత మాత్రాన ట్రోఫీ గెలవలేరు, జట్టులో మరికొన్ని అంశాలను కూడా మార్చాల్సి ఉంది" అని విశ్లేషించారు. మరోవైపు మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ కూడా గతంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "రుతురాజ్ నుంచి కెప్టెన్సీ బాధ్యతలను తప్పిస్తే అతడు బ్యాటర్‌గా మరింత స్వేచ్ఛగా, మెరుగ్గా రాణించగలడు. అతనిపై నుంచి నాయకత్వ భారాన్ని తొలగించడం ఎలాంటి కఠిన నిర్ణయం కాదు. అది ఆటగాడితో పాటు ఫ్రాంచైజీకి కూడా మేలు చేస్తుంది" అని బద్రీనాథ్ పేర్కొన్నారు.




## ప్రిన్స్ యాదవ్ పై బీసీసీఐ ఫోకస్!

ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి అతడికి ఇప్పటివరకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ రాలేదు. రాబోయే అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్, 2026 ఏషియన్ గేమ్స్ కోసం ఎంపిక చేసిన స్క్వాడ్స్‌లో బుమ్రా పేరు ఉన్నా, అతడి పాల్గొనడం ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని సమాచారం. ఇంగ్లాండ్‌తో జూలై 16న జరిగిన రెండో వన్డేలో బుమ్రా మోకాలికి మరోసారి ఇబ్బంది ఎదురైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంతకాలంగా వేధిస్తున్న మోకాలి సమస్య మరింత పెరిగినట్లు సమాచారం. ఆ మ్యాచ్ తర్వాత అతడు బౌలింగ్ చేయలేదు. ప్రస్తుతం రికవరీ ప్రక్రియ కొనసాగుతోంది. తను టీమిండియా లోకి ఎప్పుడు వస్తాననేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. బుమ్రా రీఎంట్రీ తేదీపై స్పష్టత లేకపోవడంతో సెలెక్టర్లు బ్యాకప్ ప్లాన్‌పై దృష్టి పెట్టినట్లు తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలో పేసర్ ప్రిన్స్ యాదవ్‌ను ప్రాబబుల్ బ్యాకప్‌గా గుర్తించినట్లు సమాచారం. బుమ్రాతో పాటు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా కూడా ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. వీరికి వారం రోజుల పాటు మ్యాచ్ సిమ్యులేషన్ టెస్టులు నిర్వహించే అవకాశం ఉంది. ఈ పరీక్షల్లో ఫిట్‌నెస్ నిరూపించుకున్న తర్వాత సెప్టెంబర్ 10న ఢిల్లీ చేరే టీమ్‌తో కలిసే అవకాశం ఉంటుందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి.బుమ్రా విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరుపై మాజీ ఇండియా బ్యాటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత ఏడాది జనవరిలో బుమ్రాకు ఎదురైన వెన్ను గాయం తర్వాత అతడి వర్క్‌లోడ్‌ను జాగ్రత్తగా మేనేజ్ చేస్తున్నా, వరుసగా ఫిట్‌నెస్ సమస్యలు రావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నాడు. బుమ్రా విషయంలో నిర్ణయాలు తీసుకునేది కెప్టెన్, కోచ్, సెలెక్టర్లేనని, అయినప్పటికీ తను టీమిండియాలో రెగ్యులర్ గా ఆడటం లేదని బద్రీనాథ్ అన్నాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేవలం ఆటగాడి శారీరక పరిస్థితి, అతడు ఏ మ్యాచ్‌లకు ఆడే స్థితిలో ఉన్నాడో సమాచారాన్ని మాత్రమే అందిస్తుందని తెలిపాడు. బుమ్రా ఒక్కడే కాదు. నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, సాయి సుదర్శన్ కూడా ప్రస్తుతం గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్నారు. దీంతో కీలక సిరీస్‌లకు ముందు ఇండియా టీమ్ ఫిట్‌నెస్ పరిస్థితిపై ఆసక్తి నెలకొంది. మరోవైపు ప్రపంచకప్ మరో ఏడాది మాత్రమే సమయం ఉండటంతో బుమ్రా ఫిట్ నెస్ సాధించకపోవడం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# సినిమా
CINEMA




## 'డెలులు' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి

ప్రస్తుతం యువతలో బాగా ట్రెండ్ అవుతున్న 'డెలులు' అనే పదమే టైటిల్‌గా తెరకెక్కుతున్న చిత్రం 'డెలులు'. క్రియేటివ్ లాంచ్‌ప్యాడ్ బ్యానర్‌పై సంకీర్త్ కొండ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతం కస్తూరి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ రాజ్‌కుమార్ కథ, అదనపు సంభాషణలు అందించగా.. రెష్మిత్ ఎస్. కౌశిక స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు. టైటిల్ నుంచే విభిన్నంగా అనిపిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. యువతరం నటీనటులతో తెరకెక్కుతున్న 'డెలులు' మూవీ టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒక నిమిషం 32 సెకండ్ల నిడివి ఉన్న ఈ టీజర్.. 'బ్రేకప్ దేవా' అనే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు, పాత్రల మధ్య జరిగే సరదా సంభాషణలు టీజర్‌కు మంచి ఫన్ టచ్‌ను తీసుకొచ్చాయి. టీజర్‌లోని పలు డైలాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. 'ఆడదానివైన నువ్వు.. చీప్‌గా ఓ మగాడి కోసం మారతావా అంటావా.. సెల్ఫ్ రెస్పెక్ట్ లేదా నీకు', 'నువేమైనా ఫాదర్ ఆఫ్ ఇండియానా?', 'నువ్వు అత్తాపూర్‌కు రారా.. నీళ్ల ట్యాంకర్ దగ్గర ఆడోళ్లతో కొట్టిస్తా', 'కుక్కకు పుట్టినవా నువ్వు' వంటి డైలాగ్స్ టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఈ డైలాగ్స్, కామెడీ సన్నివేశాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఓ ఇంటి నేపథ్యంలో చోటుచేసుకునే సరదా సంఘటనలు, పాత్రల మధ్య కెమిస్ట్రీ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కామెడీతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించే అంశాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఇచ్చినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. మొత్తంగా టీజర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌కు మంచి స్పందన రాగా.. తాజాగా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. సాంకేతికంగా కూడా 'డెలులు'కు మంచి బృందం పనిచేస్తోంది. జై రాజ్ నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. హరికృష్ణ కురపాటి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.




## 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' ట్రైలర్ రిలీజ్

'బేబీ' మూవీ సక్సెస్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా రాబోతున్న కొత్త సినిమా 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్'. ఈ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 11న ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాపై అంచనాలు పెంచారు.

## మంచిగా ఉందామన్నా బతకనివ్వడం లేదు

సాధారణ డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్ ప్రారంభించి.. నిర్మాతగా మారి ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు భారతీయ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దిల్‌రాజు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 60కి పైగా సినిమాలు చేయడంతో పాటు ఎందరో హీరోలను, హీరోయిన్లను, దర్శకులను, ఇతర టెక్నీషియన్లను వెండితెరకు పరిచయం చేశారు రాజుగారు. దిల్‌రాజు బ్యానర్ నుంచి సినిమా వస్తుందంటే ఖచ్చితంగా దానిలో విశేషం ఉంటుందని ప్రేక్షకులు నమ్ముతారంటే చిత్ర పరిశ్రమపై ఆయన ఎలాంటి ముద్రవేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగు చిత్ర పరిశ్రమను శాసించే వ్యక్తుల్లో ఒకరిగా.. నైజాం కింగ్‌గా అభిమానులను దిల్‌రాజును పిలుచుకుంటారు. ఆయన మాటలు, చేతలు ఖచ్చితంగా ఇండస్ట్రీపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దిల్‌రాజు ఓ ప్రాజెక్ట్ డీల్ చేస్తున్నారంటే ఖచ్చితంగా ఎన్నో లెక్కలు వేసుకుంటారని, ఆయన జడ్జ్‌మెంట్ తప్పదని ఇండస్ట్రీ జనాల నమ్మకం. ఒక సినిమా రష్ చూసి అది ఎన్ని రోజులు ఆడుతుంది? ఎంత వసూలు చేస్తుంది? అనేది లెక్కలతో సహా చెప్పగల మేధావి దిల్‌రాజు. గత కొన్నేళ్ల వరకు ఆయన పట్టిందల్లా బంగారం అన్నట్లుగా సాగింది. స్టార్స్‌తో సినిమాలు తీసినా.. కొత్త వారిని పరిచయం చేసినా భారీ వసూళ్లతో బ్రాండ్ సొంతం చేసుకున్నారు దిల్‌రాజు. అయితే కొద్దికాలంగా రాజుగారి లెక్కలు తప్పుతున్నాయి. సినిమాల నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూషన్ పరంగానూ భారీ నష్టాలు మూటకట్టుకుంటున్నారు. ఇటీవల టాక్సిక్ మూవీ ఆంధ్రా- నైజాం రైట్స్‌ని ఏకంగా 100 కోట్లకు పైగా వెచ్చించి సొంతం చేసుకున్నారు దిల్‌రాజు. యశ్ నటించిన ఈ సినిమా తొలిరోజు నుంచే డివైడ్ టాక్ తెచ్చుకుంది. సినిమాలు, డిస్ట్రిబ్యూషన్ మాత్రమే కాదు.. తన సామ్రాజ్యంగా చెప్పుకునే నైజాంలోకి బడా నిర్మాతలు అడుగుపెట్టడంతో ఆయన కోట బీటలు వారుతోంది. ఎంతమంది వచ్చినా తన మార్క్ చూపిస్తూ, ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని నిలబడుతున్నారు దిల్‌రాజు. ఈ జనరేషన్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా ఘనత సాధించిన ఆయన.. గత కొంతకాలంగా ఇండస్ట్రీలో తీరుతెన్నులు... పెరిగిన ప్రొడక్షన్ ఖర్చులు తదితర అంశాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ సినిమా ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన దిల్‌రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. కోర్ట్ మూవీతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న కొత్త కుర్రాడు హర్ష్ రోషన్ నటించిన లేటెస్ట్ మూవీ తెల్ల కాగితం. నక్షత్ర హీరోయిన్‌గా నటిస్తున్నారు. దీపక్, అజయ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తుండగా.. రమేశ్ బండ్రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మాలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నందు సవరిగాన కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. విజయ్ బుల్గాని సంగీత దర్శకత్వం వహించగా.. కేవీ గుహన్ సినిమాటోగ్రాఫర్‌గా, కార్తీక శ్రీనివాస్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. త్వరలోనే తెల్ల కాగితం మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434